మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :19 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 24-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

## మరో సభకు సిద్ధమైన కాంగ్రెస్ సర్కార్..

# రైతు నేస్తం..





కాంగ్రెస్ సర్కార్ మరో సభకు సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు అందించిన రైతు భరోసాపై.. ప్రభుత్వ విజయాన్ని ప్రజల మధ్య పంచుకునేందుకు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో "రైతు భరోసా విజయోత్సవ సభ" నిర్వహించనున్నట్టు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పాల్గొననున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రైతుభరోసా లబ్ధిదారులు హాజరుకాబోతున్నారు. రైతుల ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు, వారి సంతోషాన్ని పంచుకునేందుకు ఈ సభను "రైతు నేస్తం వేదిక"గా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. రైతుల సాగు కార్యకలాపాలకు తొలకరిలో ముందుగానే భరోసా ఇచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల మేర నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇది రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. మరోవైపు, గతంలో కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ.70 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచారన్నారు. అదే దారిలో ప్రస్తుతం తెలంగాణలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ వర్తించిందని మంత్రి తెలిపారు. సభ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూసేందుకు విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సంబంధిత శాఖల అధికారులతో కలిసి స్పష్టమైన సూచనలు చేసినట్టు మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

## కాంగ్రెస్‌లో జూబ్లీహిల్స్ టిక్కెట్ లొల్లి..

### అజహరుద్దీన్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ ఏమన్నారంటే..





గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం బైపోల్ సమరం అధికార కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. అందుకే బరిలోకి దిగేందుకు ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహాలు మొదలుపెట్టాయి. కాంగ్రెస్ పార్టీలో మాత్రం సీటు లొల్లి ఆదిలోనే పీక్స్ కు చేరుకుంది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం లాబియింగ్ మొదలుపెట్టేశారు. ఈసారి కూడా జూబ్లీహిల్స్ టిక్కెట్ నాదేనంటూ అజహరుద్దీన్ ప్రకటించేశారు. అజహరుద్దీన్ గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి అలా కాదు గట్టిగా ప్రచారం చేస్తా, నేనే గెలుస్తానంటూ సీటు ప్రకటించకముందే స్వీట్లు పంచేస్తున్నారు. అజహరుద్దీన్ వ్యాఖ్యలపై టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ అదేం కుదరదు. ఇంకా ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికివ్వాలో అధిష్టానం నిర్ణయం తీసుకోలేదంటూ అజహరుద్దీన్ వ్యాఖ్యలను ఖండించారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి ఉండాలి: మీనాక్షి

కాంగ్రెస్ నేతలు టికెట్‌పై ప్రకటనలు చేస్తుండటంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సీరియస్ అయినట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మీనాక్షి హెచ్చరించారని సమాచారం .ఇదిలా ఉంటే పీజెఆర్ కూతురు విజయారెడ్డి సైతం జూబ్లీహిల్స్ సీటు కోసం

2లో

## రప్పారప్పా రచ్చకు పవర్ కౌంటర్



వచ్చింది.. పవర్ కౌంటర్ ఇంకా రాలేదేంటా అనుకుంటుండగానే వచ్చేసింది. ఏపీలో పొలిటికల్ భూకంపాన్ని రేపిన రప్పారప్పా రచ్చకు మొదట్లో ట్విట్టర్‌తో రెస్పాండ్ అయ్యారు పవన్‌కల్యాణ్. ఇప్పుడు కత్తుల్లాంటి మాటలతో బదులిచ్చారు. అసలెక్కడ మొదలైంది ఈ రప్పారప్పా సౌండ్ అంటే.. జగన్ పల్నాడు టూర్‌లో. పుష్ప సినిమా డైలాగ్‌తో కనిపించిన ఆ ప్లకార్డుతో. కూటమి పవర్లోకొచ్చి ఏడాది పూర్తయిన సందర్భం.. అమరావతిలో వార్షికోత్సవ సమయం. మైకందుకున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్.. మొదట్లో కూల్‌కూల్‌గా మొదలుపెట్టినా.. ఆ తర్వాత ఫైర్‌ఫైటింగ్ షురూ చేశారు. సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొస్తారా.. ఎవర్ని అంటూ అపోజిషన్ పార్టీకి గురి పెట్టేశారు. నిర్దాక్షిణ్యంగా దున్నేశారు. మీరు నరుకుతాం అంటే మేం ఈరుకుంటామా.. మాకూ వచ్చు రప్పారప్పా పెర్ఫామెన్స్ అంటూ సంస్కారవంతమైన సోప్‌తో వైసీపీని చాకిరేవు పెట్టబోయారు పవన్.

2లో

## హైదరాబాద్‌లో దంచి కొట్టిన వర్షం

హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు కొట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసిందిరేపు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ..

# కీలక నిర్ణయాలివే



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం

2లో

## బీఆర్ఎస్ పథకాలను అటకెక్కించారు..



బీఆర్ఎస్ సీనియర్ నేత , మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ఆత్మశుద్ధిలేని యాచార మదియేల.. భాండశుద్ధి లేని పాకమేల..' అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని అన్నారు. సన్నాలకు బోనస్ బంద్..ఇందిరమ్మ ఆత్మీయ

2లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్




హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇవాళ(సోమవారం) విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు

2లో

# కాంగ్రెస్‌లో జూబ్లీహిల్స్ టిక్కెట్ లొల్లి.. అజహరుద్దీన్

వాయువేగంతో దూసుకుపోతున్నారు. ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలైన విజయారెడ్డి, తన ప్రత్యర్థి దానం కాంగ్రెస్‌లోకి రావడంతో, ఆమెకు ఇప్పుడున్న ఏకైక ఆప్షన్ జూబ్లీహిల్స్. అందుకే గట్టి లాబీయింగ్ మొదలుపెట్టేశారు. తన తండ్రి చరిష్మాతో జూబ్లీహిల్స్ ఇలాకాలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమ సామాజికవర్గం ప్రభావం ఎక్కువగా ఉండే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే సీటు తనకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నేత నవీన్ యాదవ్ డిమాండ్ చేస్తున్నారు. ఎంఐఎంతో కూడా సత్సంబంధాలు ఉండటంతో సీటిస్తే గెలుపు పక్కా అంటూ అధిష్టానికి హామీ ఇస్తున్నారు. ఇదిలా ఉంటే జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. తాను మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం, తన భార్య శ్రీదేవి యాదవ సామాజిక వర్గం కావడంతోపాటు గతంలో మేయర్‌గా చేసిన అనుభవం, గ్రేటర్ పరిధిలోని పరిచయాలతో తన గెలుపు నల్లేరుమీద నడకేనని, సీటు ఇచ్చి చూడండి అంటూ కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు బొంతు రామ్మోహన్. మరి నలుగురు అభ్యర్థులు పోటీ పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్ జూబ్లీహిల్స్ టికెట్ ఎవరికి ఇస్తుందో వేచి చూడాలి.

## రప్పారప్పా రచ్చకు పవర్ కౌంటర్

ఫైవ్‌స్టార్ హొటళ్లలో కూడా భద్రంగా లేని రోజుల్ని చూశాం. రోడ్డుమీదికి లాక్కొచ్చి మహిళల్ని కూడా అవమానపరుస్తుంటే చూస్తూ కూర్చున్నాం.. ఇంకానా ఇకపై చెల్లదు%"% అన్నారు. ఎలక్షన్లకు ముందు గబ్బర్ సింగ్.. ఎలక్షన్ల తర్వాత రబ్బర్ సింగ్ .. ఎక్కడ దాక్కున్నావయ్యా నువ్వు అని రోజా పిలిచిందో లేదో ఇదిగో వచ్చేశారు. ఎప్పుడూ కోపం రాని వాడికి కోపం వస్తే.. కొండలే పిండైపోతాయ్. మాది మంచి ప్రభుత్వమే కాని మెతక ప్రభుత్వం కాదు.. అనేది పవన్ ఇచ్చిన మాస్ వార్నింగ్. మళ్లీ వస్తారా.. వచ్చాక నరుకుతారా.. అవన్నీ పగటి కలలే. మరో 15 ఏళ్లు పాటు కూటమిదే రాజ్యం.. మేం వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం ప్రయత్నిస్తుంటే మీరు విచ్ఛిన్న ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తారా..? మారుస్తుంటే మేం చూస్తుంటామా నోవే అంటున్నారు డిప్యూటీ సీఎం. రౌడీయిజానికి రోజులు చెల్లిపోయాయ్.. పోలీసులంటే భయపడే రోజులొచ్చేశాయ్ అన్నారు పవన్. రప్పారప్పా రచ్చకు ఇలా ఫినిషింగ్ టచ్ ఇచ్చేశారు డిప్యుటీ సీం. పీకే కామెంట్లకు వైసీపీ నుంచి కౌంటర్లూ పడతాయ్. సో.. రప్పారప్పా రాజకీయం కంటిన్యూస్ అన్నమాట.

## బీఆర్ఎస్ పథకాలను అటకెక్కించారు..

భరోసా బంద్.. గ్యాస్ బండకు రాయితీ బంద్.. రాజీవ్ యువ వికాసం అమలు కాకముందే బంద్.. బీఆర్ఎస్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ మొత్తానికే ప్రభుత్వం బంద్ చేసిందని హరీష్ రావు ఆరోపించారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయని, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని.. ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. పాలన అంటే ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు తీర్చుకోవడం కాదని.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో ఊదరగొట్టారని.. గొర్రెల పంపిణీ దేవుడెరుగు, కట్టిన డిడి పైసలు కూడా వాపస్ ఇవ్వలేని దుస్థితి నెలకుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్‌కు గొర్రెలు తోలుకొని వచ్చి.. నిరసన తెలియచేసారని అన్నారు. మోసాన్ని గుర్తించి, అన్ని వర్గాల ప్రజలు ఏకమై గాంధీ భవన్‌కు పోటెత్తకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకుంటే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హరీష్ రావు అన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ కళాజాత

### తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23:**మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం వారాంతపు సంత చౌరస్తా లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఎస్సై క్రాంతి కుమార్ ప్రజలకు డ్రగ్స్ నివారణపై తుంగతుర్తి పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్స్ రాంబాబు, మహేష్ సాయి, కళాజాత ఇన్చార్జ్ ఎల్లయ్య, సభ్యులు గోపయ్య, కృష్ణ, నాగార్జున, ఈశ్వర చారి, గురులింగం తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలివే

ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. రేపు(మంగళవారం) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అంతకుముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికని మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. జూలై 13వ తేదీన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలు జరగనున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్

నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే.

# టిపిసిసిప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**కాజిపేట్ జూన్ 23 (నమస్తే హైదరాబాద్):**
ఆయిల్ ఫిట్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై, మొదటిసారిగా మంథని నియోజకవర్గం(కాటారం సబ్ డివిజన్) కి వెళుతున్న శ్రీ దుద్దిళ్ళ శ్రీను బాబు మడికొండలో చౌరస్తాలో ఘన స్వాగతం పలికిన కాజిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను బాబు బొకేతో ఘన స్వాగతం పలికిన 47వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ మాజీ కార్పొరేటర్ చించు చంద్రయ్య తొట్ల రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రప్ప కోటేశ్వర్ బోయిన కుమార్ యాదవ్ కాంటెస్ట్ కార్పొరేటర్ వసుకుల శంకర్ ఇమ్మడి బాబు సత్యవరం మధుకర్ సురేందర్ దేవర రమేష్ శివాజీ మహేందర్ రెడ్డి రడపాక కిషన్ మాతంగి నరసింహ గారు దువ్వ శ్రీకాంత్ విజయ్ చింటూ,యాసిన్, చిన్న, జావిద్, అర్జున్, చంటి, వినయ్, స్వామి, కిషన్, మరియు యూత్



కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జంగా అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్వేతార్కలో జరుగుతున్న నిత్య మాసోత్సవ చండీ హవనం






**కాజిపేట్ జూన్ 23 నమస్తే హైదరాబాద్** కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మలగణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు చైత్రమాసంలో వచ్చినటువంటి మాస శివరాత్రిని పురస్కరించుకొని దేవాలయంలో ఉన్నటువంటి యాగశాల నందు నిత్య మాసొచ్చవ చండీ హవనాన్ని వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది బ్రహ్మశ్రీ మణిశర్మ గారి ఆధ్వర్యంలో మరియు యాగశాల అర్చకులు రోహిత్ ఉపాధ్యాయ నేత్వర్యంలో ఈ భక్తుల కొలహాలు మధ్య హవనం నిర్వాసించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి హొమంలో పాల్గొన్నారు అనంతరం భక్తులందరికీ హవన విభూది ప్రసాద వితరణ తీర్థప్రసాద వితరణ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

**నాగారం, నమస్తే హైదరాబాద్: (జూన్ 23)** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా సోమవారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సూర్యాపేటలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, చిప్పలపల్లి నాగార్జున, లింగమల్లు, మహేష్, నర్సయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి: రవికుమార్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పార్టీ పదవుల్లో నియమితులైన ప్రతి ఒక్కరు అందరినీ కలుపుకుపోతూ, డివిజన్ లోని ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సూచించారు. కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ ప్రభారి కేశవరావు , గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ నూతన కార్యవర్గం ప్రకటనా కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు సంక్షేమం గురించి బూత్ స్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్ఎంసి , అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఏ ఎన్నికలు జరిగినా గెలుపే లక్ష్యంగా పనిచేసి డివిజన్ లో కాషాయ జెండా ఎగురవేయాలని కోరారు.డివిజన్ లో పదవులు చేపట్టిన వారిలో ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, హేమ నళిని, కిషన్ గౌలి, నరేందర్ యాదవ్, సంజీవ, సతీష్ గౌడ్, దుర్గారామ్ ,ప్రధాన కార్యదర్శులు సురేంద్ర ముదిరాజ్, బబ్లూ సింగ్, కార్యదర్శులు రంజిత్ పూరి, రితిక, దినేష్ యాదవ్, కోశాధికారి లలిత సూర్య సత్య సుధా , ఎస్టీ మోర్చా అధ్యక్షుడు దేవరకొండ గోపాల్, మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి , బీజేవైఎం అధ్యక్షుడిగా సామ్రాట్ గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, మీన్ లాల్ సింగ్, అనిల్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, వరలక్ష్మి ధీరజ్ , నరసింహ రావు, రవీందర్ రెడ్డి , నరేంద్ర గౌడ్, అమర్ యాదవ్ ,శ్యామ్ యాదవ్ , శివా , విశ్వనాథ్, విశాల్ సింగ్, శ్యాంలేట్ నందు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కవిత మృతదేహానికి నివాళులర్పించిన ఏఐసీసీ సభ్యులురాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23:** తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులువీరబోయిన లింగమల్లు సతీమణి కవిత శనివారం నూతనకల్ మండలం మాచినపల్లి గ్రామంలో జరిగే దశదిన కార్యక్రమానికి వెళ్లి తుంగతుర్తికి తిరిగి వస్తుండగా మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామసమీపంలోజాతీయ రహదారి పై రెండు బైకులు ఢీకొని ఇరువురికిగాయాలు జరగగా అందులో వీరబోయిన కవిత తల భాగంపై తీవ్రగాయాలు కావడంతో ఆమెని వెంటనే తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్సచేసి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఆమెకు చికిత్స చేసినప్పటికీ ఆరోగ్యం క్షీణించడంతోవారి కుటుంబ సభ్యులు హయత్ నగర్ లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి ఆమె తల భాగానికితీవ్ర గాయాలు కావడంతోప్రైవేటు వైద్యులు ఆపరేషన్ చేసిన కూడా ఫలితం లేకపోవడంతో ఆదివారం సాయంత్రం మరణించగా విషయం తెలియడంతో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కవిత మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలోతుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం రామ్మూర్తి,ఉప్పుల రాంబాబు,దేవాలయ కమిటీ చైర్మన్ సంజీవ,పెద్దబోయిన అజయ్,అక్కినపల్లి రాములు,కొండరాజు,వీరబోయిన గంగరాజు, మాచర్ల అనిల్,ముత్యాల వెంకన్న,డైరెక్టర్ రంగన్న,అక్కినపల్లి నరేష్, ఎండి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఎవరికి శాశ్వతం కాదు -లేగ రామ్మోహన్ రెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ పార్టీ రెబెల్ నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డితో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగ రామ్మోహన్ రెడ్డి భేటీ అయ్యాడు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా పృథ్వీ రెడ్డి ఇల్లు కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయగా శనివారం కూల్చివేసే ప్రయత్నం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సింగరాజుపల్లిలోని పృథ్వీరెడ్డి ఇంటికి వెళ్లి జరిగిన సంఘటన గురించి ఆరా తీసాడు. ఈ ఘటనపై లేగ రామ్మోహన్ కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. పృథ్వీరెడ్డి ఉద్యమ నేపథ్య కుటుంభం నుండి వచ్చిన వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించాడని, కేసులు, జైళ్లు అతనికి కొత్త కాదని తెలిపారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని, పద్దతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. పృథ్వీరెడ్డికి ఏ నష్టం జరిగినా బాధ్యత వహించాల్సి వస్తుందని తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఆగ్రహంగా ఉన్న పృథ్వీరెడ్డిని ఈ సందర్భంగా బీజేపీ లోకి ఆహ్వానించినట్టుగా సమాచారం. సమావేశంలో, మండల అధ్యక్షుడు భాస్కర్, జిల్లా నాయకుడు చింత సృజన్ తదితరులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేసిన వజ్రేష్ యాదవ్



**ఘట్కేసర్ జూన్ 23 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ మరియు పట్టణం లో విలీనం అయినా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ తో కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ కమిషనర్ చంద్రశేఖర్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్, ఉపాధ్యక్షులు కోల్పోతు నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఎంతోమందికి ఇళ్ల కలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందని, ఈ రోజు అర్హులు అయినా వారికీ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మరియు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆయన అర్హులైన 75 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. గ్రామాల్లోనీ ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం. ప్రతి అర్హుడికి గృహసౌకర్యం అందించాలన్నదే మా లక్ష్యం అని అన్నారు. పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ ఇల్లు కట్టించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, సహకార బ్యాంకు డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ డైరెక్టర్ బొక్క పప్రభాకర్ రెడ్డి , సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమీషనర్ తో ఎమ్మెల్యే గాంధీ సమావేశం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ను సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో మర్యాదపూర్వకంగా కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని,వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, మాన్సూన్ సిబ్బందిని అప్రమత్తం గా ఉండేలా చూడాలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే దృష్టికి తెచ్చారు.అదేవిధంగా చెరువుల సుందరీకరణ , పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.దీనిపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సానుకూలంగా స్పందించారని అన్నారు.ఈ సమావేశంలో ఎస్ఈ శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం విజయవంతం నిర్వహించినందుకు ధన్యవాదములు - డాక్టర్ శ్రీవల్లి



**ఘట్కేసర్ జూన్ 23 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 విజయవంతంగా నిర్వహించిన ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, సహకరించిన ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ సిబ్బంది, డిఎంహెచ్ డాక్టర్ ఉమా గౌరీ, సిబ్బంది, వైద్య అధికారులు, ఆశాలు, అందరికీ ధన్యవాదములు తెలిపిన జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ శ్రీవల్లి. శ్రీవల్లి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో, ఘట్కేసర్ గురుకుల్ స్కూల్లో, సహకరించిన, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ప్రజల సమస్యలు పరిష్కరించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ విహార్ ఫేజ్ 2 లో కాలనీ వాసులతో కలిసి అవుట్ లెట్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకోపోవడం వలన కాలనీలో అనంతరం భాగ్యలక్ష్మి నగర్ కాలనీలో ఎమ్మెల్యే స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు.కాలనీలో యూజీడీ,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీ విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, డ్రైనేజీ మ్యాన్ హోల్ లను మరమ్మత్తులు చేపట్టి ఇబ్బంది లేకుండా చూడాలని, తిరిగి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నరేందర్, మేనేజర్ అభిషేక్ మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాయకులు మారబోయిన రాజు యాదవ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,మంత్రి ప్రగడ సత్యనారాయణ, పద్మారావు, సత్యనారాయణ లక్ష్మీ విహార్ ఫేస్2 కాలనీ ప్రెసిడెంట్ రవీంద్ర ప్రసాద్ దూబే, వైస్ ప్రెసిడెంట్ గురుదత్తు, జాయింట్ సెక్రటరీ రఘువీర్ ట్రెజరర్ నరసింహారావు, విద్యాసాగర్, రవి,భాగ్యలక్ష్మి నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యార్కారం గ్రామ హైస్కూల్ కి గణితం ఉపాధ్యాయున్ని కేటాయించాలి

## లెక్కల టీచర్ లాంగ్ లీవ్ పెట్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారమా?

## ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23: యార్కారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి లెక్కల ఉపాధ్యాయుడిని కేటాయించాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ కోరారు. సోమవారం పిడిఎస్యు రాష్ట్ర కమిటీ కోరిక మేరకు యార్కారం హైస్కూల్ లో సర్వే నిర్వహించిన అనంతరం విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ బడి బాట పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నమని ప్రగల్భాలు పలుకుతున్న నాయకులు విద్య సంవత్సరం ప్రారంభం అయి 10 రోజులు దాటిన పాఠశాలల్లో అన్ని సబ్జెక్ట్ లకు సరిపడ ఉపాధ్యాయులు కేటాయించలేదన్నారు. ఈ పాఠశాలలో పనిచేసే గణితం ఉపాధ్యాయుడు గత విద్య సంవత్సరం ప్రారంభం నుండి లాంగ్ లీవ్ పెట్టీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నడని అన్నారు. అనారోగ్య కారణాలో లేక పెద్ద సమస్యలు ఏవైనా ఉంటే లాంగ్ లీవ్ పెట్టడంలో అర్థం ఉంటుంది కానీ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని వదిలిపెట్టి రియల్ ఎస్టేట్,చిట్టీల వ్యాపారం కోసం లీవు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.లీవ్ పెట్టీ విద్యార్థుల భవిష్యత్ ను, మరో వైపు మొక్కల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు.ఒకవైపు ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం చూస్తుంటే సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి మాత్రం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడ లేదన్నారు.ఇక్కడ ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని ధర్నా చేసే వరకు విద్యాశాఖ అధికారులకు తెలియదు అంటే ప్రభుత్వ పాఠశాలల మీద వాళ్లకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుంది.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పాఠశాలకు లెక్కల ఉపాధ్యాయుడినీ కేటాయించాలి, అదే లాంగ్ లీవ్ పెట్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న గణితం ఉపాధ్యాయుడిని సర్వీస్ నుండి తొలగించాలని, ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకొని జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భీమనపల్లి ప్రకాష్,శ్రీవల్లి , స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి.

## తన మార్కెట్ ను విస్తరించుకోవడం కోసమే అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇతర దేశాలపై దాడులు.

## కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి.




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23: ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్,దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని ఆయన అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనేది సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది అని,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు? దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా , తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుందని తెలియజేశారు. అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామ్రాజవాదుల కుట్రలను, భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, ఎఐపికెఎంఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే.సయ్యద్, టియుసీఐ జిల్లా కోశాధికారి ఐతరాజు వెంకన్న, జిల్లా నాయకులు శేషగిరి, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, కల్పన, పజ్జూరి రేణుక, అరుణ, పివైఎల్ నాయకులు కట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందచేత




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన 1)నసీం ఫర్ దోస్త్ %ఎ/శీ% హైదర్ షరీఫ్ కి 60,000 రూపాయల చెక్కు. 2) మూసాపేట్ కి చెందిన సిహెచ్. ఉమా మహేష్ %ం/శీ% సిహెచ్. త్రిమూర్తి కి 50,000 రూపాయల చెక్కు. 3) ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ %ఎ/శీ% ఖజానాయుముద్దీన్ కి60,000వేల రూపాయల చెక్కు.4) ఫతేనగర్ డివిజన్లోని ఈ. ఇంద్రాణికి 60,000 వేల రూపాయల చెక్కు.5) బాలానగర్ డివిజన్లోని పర్విన్ జహాన్ %ఎ/శీ% కాజా నసీర్ అహ్మద్ కి 30,000 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి.కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,60,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం ,హమీద్ ,రాజ్ పటేల్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి మరియు బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత మనందరి పైన ఉంది




నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 23) మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత మనందరి పైన ఉందని డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టాలని నాగారం ఎస్ఐ ఎం ఐలయ్య అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.అనంతరం వారు విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై నాగారం పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందంతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువత శక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారితో స్నేహంగా ఉంటూ మాదకద్రవ్యాలను తీసుకోవడం వలన కలిగే దుష్పరిణామాలను పిల్లలతో చర్చిస్తూ వారిని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ చారి,కానిస్టేబుల్స్ వెంకన్న నరసింహ,మురళీ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూన్ 23(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం (24.06.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్ విలేజ్, మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగరేణి కాలనీ, పటేల్ నగర్.పోచారం మున్సిపల్ పరిధిలో మంగళవారం (24.06.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్ జి కే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, యమరేల్డ్ హైట్స్, సూర్య నగర్. మధ్యాహ్నం 1430 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ ఐ జి, జయపురి కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇంద్రనగర్ ఓల్డ్ విలేజ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## బైరాంనగరం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బైరాం నగరం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి 13 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, డైరెక్టర్లుగా దొంతిరి శంకర్ రెడ్డి, కోరిపల్లి మంజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గొట్టం దయాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, బాల్ నరసయ్య, కలమ్మ, మహేందర్, వెంకటేష్, కిరణ్, పాల సంఘం కార్యదర్శి సామల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**నమస్తే హైదరాబాద్ :** సోమవారం సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐసిడిఎస్, సిడిపిఓ , ఎండిఓ, ఎండిఓకి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సమ్మెను కార్మికులు ఉద్యోగ వర్గం జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్ అసోసియేషన్లు పిలిపించారు అని ఆయన అన్నారు. ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా 2025 మే 20న దేశవ్యాప్త సమ్మె కార్మిక వర్గం సన్నంద మౌతున్న సందర్భంలో పహల్గాం ఉగ్రవాదులు దాడులు జరిగాయని అదేవిధంగా భారత్ పాకిస్తాన్ రెండు పొరుగు దేశాల మధ్య వైమానిక దాడులు పెరగడంతో మే నెలలో జరగాల్సిన సార్వత్రిక సమ్మెను జులై 9కి వాయిదా వేయాల్సి వచ్చిందని కానీ బిజెపి నేతత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ పరిస్థితుల్లో కూడా దారుణంగా లేబర్ కోడ్స్ అమలు ముందుకు తీసుకెళ్లింది కార్మికులు రైతుల ప్రయోజనాలను బడా పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిపించే విధంగా రేపు జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక శక్తి కదలాలని ఈ సమ్మెకు భవన నిర్మాణ కార్మికులు అంగన్వాడీలు స్కీం వర్కర్లు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు ప్రైవేట్ ఉద్యోగులు అందరూ కలిసి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా శక్తి ప్రదర్శించాలని ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సంఘీ రాజు, వడ్డెమాను బాలరాజు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :** దేవరుప్పుల మండలంలోని నీర్మల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బండ లచ్చమ్మ, సొప్పరి వీరయ్య,కాసర్ల మంజుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల మృతి చెందిన జోగు సతీష్, కన్న బుచ్చమ్మ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ధర్మపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరాజు వారి నాన్న అచ్చయ్య.మల్యా తండా కు చెందిన సీనియర్ కార్యకర్త అజ్మీర భీమ్లా నాయక్ .ధర్మ ఇటీవల మృతి చెందారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):**124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీ లో 18 లక్షల అంచనా వ్యయంతో మరియు పాపమ్మ కాలనీ లో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల సేవా కార్యక్రమం రైతులకు వరి విత్తనాల పంపిణీ...





**నమస్తే హైదరాబాద్ :** శంకర్ పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతుగా ఒక అభినందనీయం సేవా కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండిపేట్‌కు చెందిన రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో వర్షాకాలం వరి సాగు కోసం అవసరమైన నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఈ సహాయాన్ని హర్షపూర్వకంగా స్వీకరించారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థుల్లో సహానుభూతి, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొడవు శ్రీనివాస్ తెలిపారు. ఈవిధంగా విద్యార్థులకు రైతుల కష్టాలు, పండించే ప్రక్రియపై అవగాహన కలిగితే భవిష్యత్తులో వారు వ్యవసాయం పట్ల గౌరవం కలిగి ఉంటారు అని ఆయన అన్నారు. రాక్ వెల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, “రైతు దేశానికి వెన్నుముక, రైతులు పండించకపోతే ఆహారం ఉండదు. కేవలం విత్తనాలే కాదు, భవిష్యత్తులో మరిన్ని విధాలుగా మద్దతుగా ఉండేందుకు మేము



సిద్ధంగా ఉన్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సమాజపట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజ, అనిల్ కుమార్, వినాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులెవ్వరూ ఈ సేవా కార్యక్రమాన్ని మరువలేరని, ఇలాంటి ఉదార చర్యలు మరెన్నో జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు

# ప్రతీ గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు: కెఎల్ఆర్

**మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లకు 480 ఇన్చార్జులు నియామకం. నియామక పత్రాలు అందించిన అబ్జర్వర్ ధారాసింగ్**



**నమస్తే హైదరాబాద్ :** గ్రామీణ స్థాయిలో పని చేసే కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం అబ్జర్వర్ ధారాసింగ్ అన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లల్లో 480మంది ఇన్చార్జిలు, బూత్ స్థాయిలో పదిమంది కో-ఆర్డినేటర్స్ ను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియమించారు.

ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఇన్చార్జిలు, కో-ఆర్డినేటర్స్ వ్యవస్థలు దోహదపడతాయని అన్నారు.ప్రతీబూత్, గ్రామం, డివిజన్, వార్డుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రతీ గడపకు తీసుకెళ్లాలని ధారాసింగ్ అన్నారు. పార్టీ కో- ఆర్డినేటర్స్, ఇన్చార్జులకు ఈ సందర్భంగా కేఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన పోరుబాటకి దిగుతాం..

**బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుంది ...**
**పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండుయాదవ్**



**నమస్తే హైదరాబాద్ :**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్, హైదరాబాద్ %డ% రంగారెడ్డి , డి.సి.యం.ఎస్ డైరెక్టర్ మంచె.పాండు యాదవ్, పి.ఏ.సి.ఎస్ వైస్ ఛైర్మన్ డి.వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్వరం మండల రైతుల పక్షాణాణ తెలంగాణా ప్రభుత్యానికి వెచ్చరించడ ఏమనగా ఈ రోజు జరిగే కేబినేట్ సమావేశంలో, జిల్లాలోని మిగిలిన 9 రైతుల రైతు బంధు బరోసా నిధులు మంజూరు చేస్తు నిధుల విడుదలకు ఆదేశాలు ఇవ్వని యెడల, మండల రైతుల పక్షాణ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుము ఇప్పటికైన మేలుకొని మహేశ్వరం మండలంలోని రైతులందరికి రైతు బరోసా నిధులు జారీ చేయలని అభ్యర్తస్తూ ఉన్నాము, ఈ రోజు నిర్ణయం తీసుకొకి యెడల బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాణ పారు బాటకి దిగుతామని మరో సారి హెచ్చరిస్తూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులను గ్రామలలో తిరగనివ్వబోమని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము

# గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలి...

**గొల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశం...**
**ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ..**



**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల%శీ %గోల్లూరు గ్రామం మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం గోల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ సభ అధ్యక్షత వహించగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.

ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ ని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు..... భవిష్యత్తులో జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ జాతిని ముందు ఉ ంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది ఎమ్మార్పీఎస్ గోల్లూరు గ్రామ కమిటీ అధ్యక్షులు :: పెండ్యాల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షులు :: దామెర్లపల్లి ప్రభాకర్ మాదిగ ప్రధాన కార్యదర్శి :: నందిపెల్లి నరసింహ మాదిగ కార్యదర్శి :: మంద రాజు మాదిగ కోశాధికారి ::మందల లక్ష్మయ్య మాదిగ సలహాదారులు :: అబ్బేసి ఆనందం మాదిగ మహేష్ మాదిగ పి బాలరాజు మాదిగ వినయ్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి గ్రామ కమిటీ అధ్యక్షులు:: మంద విష్ణు మాదిగ ఉపాధ్యక్షులు :: మంద కార్తిక్ మాదిగ ప్రధాన కార్యదర్శి :: పెండ్యాల సంపత్ మాదిగ యువసేన అధ్యక్షులు :: నాగారం వంశీ మాదిగఉపాధ్యక్షులు::పెండ్యాల గౌతం మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మధు మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు :: మంద వినయ్ మాదిగ ఉపాధ్యక్షులు :: నందిపెల్లి బాలరాజు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మల్లేష్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఎం ఈ ఎఫ్ ) అధ్యక్షులు :: మంద ఆనంద్ మాదిగ ఉ పాధ్యక్షులు :: మంద పాండు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద కుమార్ మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా కో-ఇన్చార్జి చెడిపల్లి రఘువరన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావు గల్ల బాబు మాదిగ మాదిగ యువకులు కుల పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు..

# హరిత హారం కార్యక్రమం...

## యాంటీ డ్రగ్స్ అవగాహన లోభాగంగా మొక్కల నాటిన బిడిఎల్- సిఐ స్వామి గౌడ్...



**నమస్తే హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా భానూర్ నారాయణ కాలేజ్ ఆవరణలో హరిత హారం కార్యక్రమం భాగంగా మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిడిఎల్ భానూర్ సీఐ శ్రీ స్వామి గౌడ్,ఎస్ఐ లక్ష్మారెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.కళాశాల డీన్ నటరాజన్,ఏజీఎం ఉదయ్ కుమార్,ఏడి దేవసుందర్,ప్రిన్సిపల్ ఈశ్వర్,ఉ పేందర్,తిరుపతి,రామచంద్రయ్య మరియు కళాశాల సిబ్బంది,పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఇందులో భాగంగా నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో సీఐ స్వామి గౌడ్,ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఏఓ మహేందర్ రెడ్డి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ,బాధ్యతాయుతమైన సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి త్యాగం అనంతం - అందెల శ్రీరాములు



**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మరియు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు లక్ష్యం కోసం లక్ష చెట్లు కార్యక్రమంలో భాగంగా నంది హిల్స్ మరియు జిల్లెల గుడా లో నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మూడేళ్లలో అమరావతికి ఓ రూపం తీసుకొస్తాం.. రాష్ట్రానికి బనకచర్ల గేమ్ ఛేంజర్



సుపరిపాలనలో తొలి అడుగు వేదికపై క్లియర్ కట్ ప్రజెంటేషన్ ఇచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఇక ముందు చేయబోయే పనులు, లక్ష్యాలను కూడా వివరించారు. అదే సమయంలో గత ప్రభుత్వ తప్పుడు విధానాలను కూడా ప్రస్తావించారు సీఎం చంద్రబాబు.డబుల్ ఇంజిన్ సర్కార్లో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించామన్నారు. ఏడాదిలోనే ఊహించిన దానికంటే ఎక్కువ చేశామని చెప్పారు సీఎం చంద్రబాబు. మూడేళ్లలో అమరావతికి ఓ రూపం తీసుకొస్తాం. 2027 జూన్ లేదా డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని పేర్కొన్నారాయన రాష్ట్రానికి బనకచర్ల గేమ్ ఛేంజర్గా నిలుస్తుందన్నారు సీఎం చంద్రబాబు. గోదావరి నీళ్ల రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చు.. చెరో 200 టీఎంసీలు వాడుకుంటే రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పారు. అలాగే ఆడబిడ్డలపై లైంగిక వేధింపులకు పాల్పడితే సహించమని చెప్పారాయన. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే తన దగ్గర కుదరదన్నారు. డ్రగ్స్ ముఠాలు, మహిళల వేధింపులకు పాల్పడే వారిని ఉపేక్షించమని హెచ్చరించారు.

## సినిమా



## నిహారిక రెండో పెళ్లి చేసుకుంటుందా? నాగబాబు సమాధానమిదే

మెగా బ్రదర్ నాగబాబు కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టిన ఆమె ఆ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. కొన్ని విజయాలను ఖాతాలో వేసుకుంది. నిర్మాతగానూ కొన్ని సినిమాలు, వెబ్ సిరీస్ లు నిర్మించి సక్సెస్ అయ్యింది. ముఖ్యంగా గతేడాది నిహారిక నిర్మించిన మొదటి సినిమా కమిటీ కుర్రోళ్లు సూపర్ హిట్ అయ్యింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రదానం చేసిన గద్దర్ అవార్డుల్లోనూ ఈ సినిమాకు పురస్కారాలు వచ్చాయి. అయితే ప్రొఫెషనల్ లైఫ్ లో సక్సెస అయిన నిహారిక పర్సనల్ లైఫ్ లో మాత్రం ఒడిదొడుకులు ఎదుర్కొంది. ముఖ్యంగా తన పెళ్లి విషయంలో .. 2020లో జొన్నలగడ్డ చైతన్యను వివాహం చేసుకుంది మెగా డాటర్. రాజస్థాన్ లోని ఉదయపూర్ లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. కానీ వీరి కాపురం మూణ్ణాళ్ల ముచ్చటే అయింది. ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు తలెత్తాయి. దీంతో 2023లో పరస్పర అంగీకారంతో నిహారిక-చైతన్య విడాకులు తీసుకున్నారు. ఇక అప్పటినుంచి నిహారిక సింగిల్ గానే ఉంటోంది. అప్పుడప్పుడూ ఆమె రెండో పెళ్లి చేసుకుంటుందన్న వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ వార్తలపై నిహారిక తండ్రి నాగబాబు స్పందించారు.నిహారిక, నేను అన్ని విషయాలు ఓపెన్ గా మాట్లాడుకుంటాం. అలా అనీ నేను పిల్లల కెరీర్ విషయాల్లో తలదూర్చను. నా పిల్లల హిట్స్, ఫ్లాప్ గురించి నాకవసరం లేదు. వాళ్లు సంతోషంగా ఉన్నారా? లేదా? అన్నదే ముఖ్యం. వాళ్లు ఆనందంగా లేకపోతే ఎన్ని కోట్లున్నా వృథానే! వరుణ్.. లావణ్యను పెళ్లి చేసుకుంటానని నా దగ్గరకు వచ్చి అడిగినప్పుడు.. ఆమెతో నువ్వు హ్యాపీగా ఉంటావా? భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రావు కదా? అన్నాను. లేదు, హ్యాపీగా ఉంటాం అని అన్నాను. సరేనని పెళ్లి జరిపించాం. వాడి జడ్జిమెంట్ కరెక్ట్ అయింది. ఇప్పుడు వారిద్దరూ సంతోషంగా ఉన్నారు" కానీ నిహారిక పెళ్లి విషయంలో నా జడ్జిమెంట్ రాంగ్ అయ్యింది. అలా అని తనకు ఇష్టం లేని పెళ్లి జరిపించలేదు. తను సంబంధం ఓకే అన్నాకే ముందుకు వెళ్లాం. కానీ.. తనకు, అబ్బాయికి సింక్ అవ్వలేదు. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకుని విడిపోయారు. ఇప్పుడిప్పుడే నిహారిక ఇందులో నుంచి తేరుకుంటోంది. కానీ ఏదో ఒక రోజు నిహారిక వేరే.. అబ్బాయిని పెళ్లి చేసుకుంటుందనుకుంటున్నాను. వారి విషయాలలో ఇన్వాల్వ్ కావాలని అనుకోవడం లేదు. పిల్లలకు నచ్చినట్లుగా జీవించాలని కోరుకుంటాను' అని చెప్పుకొచ్చారు నాగబాబు




## మగవారిలోని ఆ సమస్యని దూరం చేయడంలో.. జాజికాయను మించింది లేదు..!



జాజికాయ వాడకం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. మిరిస్టిసిన్ లాంటివి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. డిప్రెషన్, ఆందోళన లాంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. నిద్ర సరిగా రాని వారికి ఇది సాయం చేస్తుంది. మనసును శాంతపరిచి, మంచి నిద్రకు దారితీస్తుంది.జాజికాయలో ఉండే గుణాలు గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్ణం లాంటి సమస్యలను తగ్గిస్తాయి. భోజనం తిన్న తర్వాత కడుపులో కలిగే ఇబ్బందిని తగ్గించడంలో ఇది సహజంగా పనిచేస్తుంది. కడుపుకు సంబంధించిన ఇబ్బందులను దూరం చేస్తుంది.ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, జీవక్రియ సమస్యల వల్ల వచ్చే మంటను తగ్గించడంలో జాజికాయ ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే గుణాలు శరీరంలో నొప్పిని, మంటను తగ్గిస్తాయి. నొప్పులు, మంట ఉన్న వారికి ఇది ఒక మంచి పరిష్కారం.జాజికాయ ఒక సహజ ఆఫ్రోడిసియాక్. కొన్ని పరిశోధనలు ఇది లైంగిక కోరికను పెంచుతుందని చూపించాయి. ముఖ్యంగా మగవారిలో ఇది బాగా పనిచేస్తుంది. లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది సాయం చేస్తుంది.ఒత్తిడిగా ఉన్నవారికి నిద్ర సరిగా పట్టదు. ఇది ఒక సాధారణ సమస్య. రాత్రి పడుకునే ముందు పాలలో కొద్దిగా జాజికాయ పొడి కలిపి తాగితే నాడీ వ్యవస్థకు విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల నిద్ర బాగా పడుతుంది. ఇది మెదడును శాంతపరిచి సహజంగా నిద్ర వచ్చేలా చేస్తుంది.జాజికాయలో చెడు సూక్ష్మజీవులను అడ్డుకునే గుణాలు ఉంటాయి. ఇది నోటిలో ఉండే హానికరమైన బ్యాక్టీరియాను తొలగించడంలో సాయం చేస్తుంది. దీనివల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది. చిగుళ్లకు వచ్చే ఇన్ఫెక్షన్లను కూడా ఆపొచ్చు.చర్మానికి వచ్చే మొటిమలు, మచ్చలు లాంటి సమస్యలను తగ్గించడంలో జాజికాయ ఉపయోగపడుతుంది. దీనిలో ఉండే బ్యాక్టీరియా నిరోధక గుణాలు చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. చర్మం మృదువుగా మారేలా చేస్తాయి. ఇది చర్మ సమస్యలకు ఒక సహజ పరిష్కారం.జాజికాయ చిన్న సుగంధ ద్రవ్యం అయినా.. దాని ఆరోగ్య లాభాలు ఎన్నో. దీన్ని జాగ్రత్తగా.. తగినంత వాడితే శరీర ఆరోగ్యం, మనసు ప్రశాంతత, జీర్ణ శక్తి, చర్మ ఆరోగ్యం మెరుగుపడుతాయి.

## అంతరిక్షంలో మొబైల్ నెట్‌వర్క్ పనిచేస్తుందా? నిజం తెలిస్తే మీరు షాక్ అవుతారు



నేటి యుగంలో మొబైల్ నెట్‌వర్క్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. కాల్స్ చేయడం, ఇంటర్నెట్ సర్ఫింగ్ లేదా వీడియో స్ట్రీమింగ్ ప్రతిదీ మొబైల్ నెట్‌వర్క్‌పై ఆధారపడి ఉంటుంది. కానీ ఒక వ్యక్తి భూమి నుండి చాలా ఎత్తుకు అంటే అంతరిక్షంలోకి వెళితే అక్కడ కూడా మొబైల్ నెట్‌వర్క్ పనిచేస్తుందా అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అంతరిక్షంలో ఎవరికైనా కాల్ చేయడం లేదా సందేశం పంపడం సాధ్యమేనా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవడం ఆసక్తికరంగా, ఆశ్చర్యకరంగా ఉంటుంది.మొబైల్ నెట్‌వర్క్ అంతరిక్షంలో పనిచేస్తుందా?సాధారణంగా చెప్పాలంటే భూమిపై ఉన్నట్లుగా అంతరిక్షంలో మొబైల్ నెట్‌వర్క్ లేదు. సిగ్నల్‌లను అందించడానికి అంతరిక్షంలో మొబైల్ టవర్లు లేవు. సెల్ టవర్లు మొబైల్ నెట్‌వర్క్‌గా పనిచేయడానికి ఒక నిర్దిష్ట పరిధిని కలిగి ఉంటాయి. అలాగే ఈ టవర్లు భూమి ఉపరితలానికి మాత్రమే పరిమితం అయ్యాయి. మీరు భూమి నుండి ఎత్తుకు వెళ్లే కొద్దీ, మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్ బలహీనపడుతుంది. అలాగే కొన్ని వేల కిలోమీటర్ల ఎత్తు తర్వాత అది పూర్తిగా అదృశ్యమవుతుంది.భూమికి దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (%ఋూ%) వరకు కూడా మొబైల్ నెట్‌వర్క్ కవరేజ్ చేరుకోలేదు. అక్కడ ఉన్న వ్యోమగాములు తమ మొబైల్‌లలో మాట్లాడటానికి సాధారణ నెట్‌వర్క్‌ను ఉపయోగించరు. కానీ ప్రత్యేక ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థను ఉపయోగిస్తారు.

మరి వ్యోమగాములు ఎలా సంభాషించుకుంటారు?ఒక వ్యక్తి అంతరిక్షంలో ఉన్నప్పుడు అతను %చీూూూ% లేదా ఇతర అంతరిక్ష సంస్థల ప్రత్యేక ఉపగ్రహ నెట్‌వర్క్‌ల ద్వారా భూమితో సంబంధంలో ఉంటాడు. ఈ ఉపగ్రహాలు అంతరిక్ష కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా రూపొందించి ఉన్నాయి. అలాగే అవి రేడియో ఫ్రీక్వెన్సీ లేదా ఇతర హై-బ్యాండ్‌విడ్త్ టెక్నాలజీ ద్వారా సంభాషించుకుంటాయి.

అదనంగా %చీూూూ% వంటి సంస్థలు వీడియో కాలింగ్, డేటా బదిలీ కోసం %ఖబ-ఝఅ, ూ-ఝఅ% వంటి సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తాయి. వ్యోమగాములు ఇమెయిల్‌లు పంపవచ్చు. వీడియో కాల్‌లు చేయవచ్చు. కానీ ఇవన్నీ మొబైల్ నెట్‌వర్క్‌లపై కాకుండా అత్యాధునిక అంతరిక్ష కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆధారపడి ఉంటాయి.

భవిష్యత్తులో మొబైల్ నెట్‌వర్క్ అంతరిక్షంలోకి వస్తుందా? టెక్నాలజీ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పుడు కంపెనీలు అంతరిక్ష ఆధారిత మొబైల్ నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయి. ఎలోన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్, అమెజాన్ ప్రాజెక్ట్ కైపర్ వంటి కంపెనీలు తక్కువ-భూమి కక్ష్యలో వరుస ఉపగ్రహాలను నిర్మించడం ద్వారా నెట్‌వర్క్‌ను సృష్టిస్తున్నాయి. ఇవి ప్రపంచంలోని ఏ మూలలోనైనా, మహాసముద్రాలు, ఎడారులలో కూడా ఇంటర్నెట్, కమ్యూనికేషన్ సౌకర్యాలను అందించగలవు. భవిష్యత్తులో అంతరిక్షంలో మొబైల్ నెట్‌వర్క్ సౌకర్యాలను పొందడం కూడా సాధ్యమవుతుంది. వ్యోమగాములు వారి మొబైల్‌ల నుండి నేరుగా కాల్స్ చేయవచ్చు.

## చరిత్ర సృష్టించిన పంత్.. 148 ఏళ్లలో ఇదే తొలిసారి!




భారత జట్టు వికెట్ కీపర్, నయా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ చరిత్ర సృష్టించాడు. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మొదటి టెస్ట్‌లో అతడు మరో శతకం బాదాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన పంత్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ మూడంకెల మార్క్‌ను అందుకొని రికార్డు సృష్టించాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక మ్యాచ్‌లో రెండు సెంచరీలు బాదిన తొలి ఆసియా వికెట్ కీపర్‌గా పంత్ నిలిచాడు. కుమార సంగక్కర దగ్గర నుంచి మహేంద్ర సింగ్ ధోని వరకు.. ఏ ఆసియా కీపర్ కూడా ఇది సాధించలేని రికార్డును పంత్ అందుకున్నాడు.ఓవరాల్‌గా టెస్టుల్లో ఒకే మ్యాచ్‌లో 2 సెంచరీలు బాదిన రెండో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ నిలిచాడు. అతడి కంటే ముందు జింబాబ్వే దిగ్గజం ఆండీ ఫ్లవర్ ఈ ఘనత సాధించాడు. సౌతాఫ్రికాతో 2001లో జరిగిన టెస్ట్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 142 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 199 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు ఆండీ ఫ్లవర్. టెస్ట్ మ్యాచ్‌లో ద్విశతకాలు బాదిన ఏడో భారత బ్యాటర్‌గానూ పంత్ మరో ఘనతను అందుకున్నాడు. ఈ క్లబ్‌లో ఉన్న దిగ్గజాలు సునీల్ గవాస్కర్, విజయ్ హజారే, రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అజింక్యా రహానె సరసన రిషబ్ స్థానం సంపాదించాడు. కాగా, కెరీర్‌లో 44 టెస్టుల్లో 8 సెంచరీలు కొట్టాడు రిషబ్. ఇందులో 6 విదేశాల్లో బాదినవే కావడం విశేషం.సెంచరీ తర్వాత గేర్లు మార్చిన పంత్.. మరింత వేగంగా ఆడే క్రమంలో ఔట్ అయ్యాడు. మొత్తంగా 140 బంతుల్లో 15 బౌండరీలు, 3 సిక్సుల సాయంతో 118 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ (120 నాటౌట్)తో కలసి నాలుగో వికెట్‌కు ఏకంగా 198 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు పంత్. లీడ్స్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో భారత్ ప్రస్తుతం 4 వికెట్లకు 298 పరుగులతో పటిష్టంగా ఉంది. జట్టు ఆధిక్యం 304 పరుగులకు చేరుకుంది. చివరి సెషన్‌ను కూడా విజయవంతంగా ముగిస్తే టీమిండియాకు తిరుగుండదనే చెప్పాలి.

**Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..**

NH paper 24-06-25 (4).pmd 8 6/24/2025, 1:06 AM